

డి.పోచంపల్లిలో ఆల్కలీ మెటల్స్ యూనిట్ -2 పరిశ్రమ ఆవరణలో కార్మిక పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



మియాపూర్ : శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న తిప్పర్తి యాదయ్య

# ఘనంగా మేడే వేడుకలు



కేపీహెచ్‌బీ కాలనీ : పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

- కార్మిక జెండాలను ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు

దుండిగల్, మే 1: శ్రామిక విజయానికి చిహ్నంగా జరుపుకునే మేడే వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గురువారం ఘనంగా జరిగాయి. వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధలు కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేసి, మే డే పతాకాలను ఆవిష్కరించారు.

- దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి.పోచంపల్లిలోని ఆల్కలీ మెటల్స్ యూనిట్–2లో బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్వర్యంలో నిర్వహించిన కార్మిక దినోత్సవ వేడుకలకు ఆ పార్టీ విప్, కార్మిక విభాగం సలహాదారులు, కుత్బు ల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొని కార్మిక జెండాను ఎగురవేశారు. అదేవిధంగా నియోజకవర్గంలోని పలు పరిశ్రమల ఎదుట పతాకాలను ఆవిష్కరించి, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.

**కూకట్‌పల్లి నియోజకవర్గంలో..**

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి నియోజకవర్గంలో కార్మిక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులను ఎమ్మెల్యే కృష్ణారావు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేపీహెచ్‌బీ కాలనీలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కార్మికులు లేనిది వ్యవస్థ లేదని, ప్రతి ఒక్కరూ కార్మికులను గౌరవించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు, కార్మికులు పాల్గొన్నారు.

**మహాప్రస్థానం కార్మికులకు సన్మానం**

కొండాపూర్ : మే డేను పురస్కరించుకుని గురువారం రాయదుర్గంలోని మహాప్రస్థానంలో పనిచేసే కార్మికులను గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకుడు కొమిరిశెట్టి సాయిబాబా ఘనంగా సన్మానించారు. అనంతరం కార్మికులకు దుస్తులతోపాటు స్వీట్ బాక్సును అందజేశారు. కార్మికుల సేవలను ఆయన కొనియాడారు.




కేపీహెచ్‌బీ కాలనీ : జోనల్ ఆఫీస్‌లో మే డే వేడుకల్లో పాల్గొన్న జడ్సీ అపూర్వ చౌహాన్, అధికారులు, పారిశుధ్య కార్మికులు




బాలానగర్ : కార్మికులతో కలిసి బాలానగర్ పారిశ్రామిక వాడలో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు



కొండాపూర్ : మహాప్రస్థానం కార్మికులను సన్మానిస్తున్న మాజీ కార్పొరేటర్ సాయిబాబా



దుండిగల్ : షాపూర్‌నగర్‌లో మేడే వేడుకల్లో పాల్గొన్న కార్మిక నేత మదన్‌గౌడ్, తదితరులు



మియాపూర్ : గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో మేడే వేడుకల్లో పాల్గొన్న జీ. పాండురంగారావు తదితరులు



అల్లాపూర్ : పర్వతనగర్ ఆటో స్టాండ్ వద్ద నిర్వహించిన మేడే వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ సబీహాబేగం



కుత్బుల్లాపూర్ : కొంపల్లిలో కార్మిక దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న బైరి ప్రశాంత్‌గౌడ్



మియాపూర్ డివిజన్ పరిధిలో..



మియాపూర్ : చందానగర్ సర్కిల్ కార్యాలయం వద్ద మేడే వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు



కుత్బుల్లాపూర్ : జీడిమెట్ల పారిశ్రామిక వాడలో జెండా ఆవిష్కరిస్తున్న యూనియన్ నేత చింతల నాగరాజు






## శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్, మే1: తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని గురువారం బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఆయన్ను వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి వారి దివ్య ప్రసాదం అందజేశారు. స్వామి కృపాకటాక్షంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్సీ రాజు అభిలషించారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉన్నారు.

## కమనీయం.. వేంకటేశ్వరుడి కల్యాణం



శ్రీలా పార్క్ ప్రైడ్‌లో వేంకటేశ్వరస్వామి కల్యాణ వేడుకల్లో పాల్గొన్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఆలయ చైర్మన్ కొండలరావు తదితరులు



ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్ కుటుంబసభ్యులు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 1: కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ శ్రీలా పార్క్ ప్రైడ్‌లోని శ్రీ మదలర్మేల్ మంగ, పద్మావతి సమేత శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి కల్యాణ వేడుకలు కమనీయంగా జరిగాయి. గురువారం ఆలయ త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్సీ కురుమయ్యగారి నవీన్ కుమార్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. శుక్రవారం శ్రీవార్ల గరుడోత్సవం, ఉత్సవ మూర్తుల ఊరేగింపు ఉంటాయని తెలిపారు. ప్రజలంతా పాల్గొనాలని ఆలయ కమిటీ చైర్మన్ కుర్మయ్యగారి కొండలరావు కోరారు.


## మహాలక్ష్మి ఆలయ వెండి ద్వారం ప్రారంభం



కేపీహెచ్‌బీ కాలనీ, మే 1: కూకట్‌పల్లి రామాలయంలో మహాలక్ష్మి అమ్మవారి ఆలయ వెండి తొడుగు ద్వారమును గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం వెండి తొడుగు దాతలు రాధాకృష్ణమూర్తి ఝాన్సీబాయి దంపతులను సన్మానించి అభినందించారు.

కార్యక్రమంలో కార్పొరేటర్ రోజాదేవి, మాజీ కార్పొరేటర్లు రంగారావు, బాబురావు, ఆలయ కమిటీ చైర్మన్ తులసిరావు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి



బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, మే 1 : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఆరోగ్య భద్రత కల్పిస్తున్నదని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి ప్రాంతానికి చెందిన ఎస్. మంజుల కేరాఫ్ పాపిరెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 1.75 లక్షల రూపాయలు ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. గురువారం కుత్బుల్లాపూర్‌లోని తన నివాసంలో బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేశారు.

## మానసికస్థితి సరిగా లేక యువతి ఆత్మహత్య

మియాపూర్ మే 1: మానసిక సమస్యతో బాధపడుతున్న ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ దీప్తిశ్రీనగర్ కాలనీలో కె.విజయలక్ష్మి ఇద్దరు కూతుర్లతో కలిసి ఉంటూ బీడీఎల్‌లో ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నది. ఏడాదికాలంగా రెండో కూతురు వైశాలి (27)మానసిక సమస్యతో బాధపడుతున్నది. ఈ క్రమంలో రోజు మాదిరిగానే విజయలక్ష్మి బుధవారం ఉద్యోగానికి వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చింది. తలుపులు లాక్ వేసి ఉండడంతో కూతురు వైశాలిని పిలవగా తలుపు తీయలేదు. మరో తాళం చెవితో తలుపులు తెరిచి చూడగా బెడ్‌రూమ్‌లో వైశాలి అపస్మారక స్థితిలో పడి ఉన్నది. సమీపంలోని అస్పత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి మృతి చెందినట్లు పేర్కొన్నారు. కాగా రోజు వారీగా వైశాలి వేసుకునే టాబ్లెట్లను అధిక మోతాదులో వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. మానసిక పరిస్థితి సరిగ్గా లేక.. మీకు ఎలాంటి సహాయం చేయలేక పోతున్నాను...అని సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడింది.

## రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు

కుత్బుల్లాపూర్ : సర్కిల్ పరిధిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసిన అభ్యర్థులు వెంటనే స్థానిక సర్కిల్ ఆఫీసులో దరఖాస్తులను అందజేయాలని డీసీ నరసింహ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



భవానీనగర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నరసింహయాదవ్

బాలానగర్, మే 1 : ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ భవానీనగర్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష ఆదరణ లభించింది. స్థానిక వీర బ్రహ్మంగారి ఆలయంలో శ్రీ నందక ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్ ప్రారంభించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ దీప రేఖ, భార్గవి, మనీషాచారి, రామలింగాచారి, సాయిలు, సుందర్, అశోక్, చందుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దీన్‌దయాళ్‌నగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..



దీన్ దయాళ్‌నగర్‌లో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

బాలానగర్, మే 1 : రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ తెలిపారు. గురువారం డివిజన్ పరిధిలోని దీన్ దయాళ్‌నగర్‌లో రూ. 40 లక్షల నిధులతో చేపట్టనున్న రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు సహకారంతో దీన్ దయాళ్‌నగర్‌లో ముంపు సమస్య పరిష్కారానికి రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. దీన్‌దయాళ్ నగర్‌లో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఓపెన్ నాలాకు రిటైనింగ్ వాల్ పనులు త్వరలోనే చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, కార్యదర్శి ప్రసాద్, మాజీ అధ్యక్షుడు సతీశ్, మహేందర్, మాజీ కార్యదర్శి అశోక్‌కుమార్, సురేందర్, శివయాదవ్, లక్ష్మణ్, రాజేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం

కుత్బుల్లాపూర్, మే 1 : గుర్తు తెలియని వృద్ధుడు మృతదేహం లభ్యమైన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. షాపూర్‌నగర్ పుట్ ఓవర్ బ్రిడ్జి సమీపంలో సుమారు 70 ఏండ్ల గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెంది ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృ తుడు నారాయణ అని పెయింటింగ్‌తో పాటు బిక్షాటన చేస్తూ ఇక్కడే ఉంటాడని స్థానికులు తెలిపినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

## నిజాంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంప్



పాఠశాలలో సమ్మర్ క్యాంప్‌ను పరిశీలిస్తున్న ఎంఈఓ రామకృష్ణ

దుండిగల్, మే 1: సమ్మర్ క్యాంప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బాచుపల్లి ఎంఈఓ ఎంవీవీ రామకృష్ణ అన్నారు. నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌ను గురువారం ఎంఈఓ ప్రారంభించి మాట్లాడారు. సమగ్ర శిక్ష–తెలంగాణ విద్యా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మే 1 నుంచి 15 వరకు సమ్మర్ క్యాంప్ జరుగుతుందన్నారు. విద్యార్థులకు యోగా, మెడిటేషన్, వ్యాయామ విద్య, చిత్రలేఖనం, పెయింటింగ్, మ్యూజిక్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఫన్ విత్ మాథ్స్, కంప్యూటర్ బేసిక్స్‌లో వలంటీర్లు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ప్రతి రోజు విద్యార్థులకు స్నాక్స్ అందిస్తారని తెలిపారు.

కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘునాథ్, ఎస్‌ఆర్‌పీ నర్సింహులు, వలంటీర్లు లావణ్య, శ్రీదేవి, సుమతి, సరోజ విద్యార్థులు పాల్గొన్నారు.